## విలేకరులు కావలెను

**తేజ దినపత్రికకు**

కరీంనగర్ ఉమ్మడి జిల్లాలోని


మల్యాల, కొడిమ్యాల, బోయినపల్లి ,
చిరుమామిడి, సుల్తానాబాద్

వరంగల్, ఖమ్మం జిల్లాల్లోని..

ములుగు, భద్రాచలం, వైరా, ఖమ్మం, భూపాలపల్లి, కాటారం, వరంగల్,
మహబూబాద్, పరకాల మండలాలకు విలేకరులు కావలెను

**సెల్ 90006 88122**





తెలంగాణ **తేజ**

ప్రాంతీయం

కరీంనగర్ ○ వరంగల్ ○ నిజామాబాద్ ○ ఆదిలాబాద్ ○ ఖమ్మం ○ మెదక్ ○ మహబూబ్‌నగర్ ○ నల్లగొండ

శుక్రవారం 7-11-2025 పేజీలు : 8 Follow :www.telanganateja.com


# అట్టహాసంగా స్పోర్ట్స్ మీట్ ప్రారంభం

### జ్యోతి వెలిగించి ప్రారంభించిన కలెక్టర్








**తేజ న్యూస్ నవంబర్ 6 (కరీంనగర్ )**

మానకొండూరు మండలం దేవంపల్లిలోని తెలంగాణ రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్లో 11వ జోనల్ స్థాయి స్పోర్ట్స్ మీట్-2025 అట్టహాసంగా ప్రారంభమైంది. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి జ్యోతి వెలిగించి ఈ స్పోర్ట్స్ మీట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభ పాటవాలను వెలికి తీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదం చేస్తాయని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ పాల్గొని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. జూన్ 3 పరిధిలోని సిద్దిపేట, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్ జిల్లాల పరిధిలోని 12 సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ లకు చెందిన బాలురు ఈ పోటీల్లో పాల్గొననున్నారు. 6, 7, 8 తేదీల్లో జరిగే ఈ స్పోర్ట్స్ మీట్లో వాలీబాల్, కబడ్డీ, రన్నింగ్, హై జంప్, లాంగ్ జంప్ వంటి క్రీడా పోటీల్లో విద్యార్థులు పాల్గొంటారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, డిసిఓ/ ప్రిన్సిపాల్ జగన్నాథం, మానకొండూరు సిఐ సంజీవ్, గురుకులాల ప్రిన్సిపల్స్, మానకొండూరు వైస్ ప్రిన్సిపాల్స్ కొమురయ్య,రేణుక, ఉపాధ్యాయులు శివ ప్రసాద్, మనోహర్ సూపరిండెంట్ జి శ్రీనివాస్, పి ఈ టి లు ప్రవీణ్, శివకుమార్, గురుకులాల పూర్వ విద్యార్థి, అంబేద్కర్ సేవ పురస్కార అవార్డు గ్రహీత మొగురం రమేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## నేడు కరీంనగర్‌లో గవర్నర్ పర్యటన

### కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు

### కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం



**కరీంనగర్ క్రైం, నవంబర్ 06,**

నేడు కరీంనగర్ లో జరగబోయే గవర్నర్ పర్యటనకు కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేసినట్లు కరీంనగర్ పోలీస్ కమిషనర్ తెలిపారు,యూనివర్సిటీ,కలెక్టరేట్ ప్రాంగణంలో జరగబోయే ప్రాంతాలను కరీంనగర్ పోలీస్ కమిషనర్ గురువారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా సీపి మాట్లాడుతూ గవర్నర్ కాన్వాయి సురక్షితంగా,సజావుగా సాగేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు.

## బాల్య వివాహాలను నిరోధించడం ప్రతి ఒక్కరి బాధ్యత

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,, నవంబర్-06:-**

బాల్య వివాహాలను నిరోధించడం ప్రతి ఒక్కరి బాధ్యత తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష భేటీ బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా చేపట్టిన బాల్య వివాహాలను నిరోధన పోస్టర్ నో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, బాల్య వివాహాలు చేయడం, ప్రోత్సహించడం చట్టరీత్య నేరమని ,బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. బాల్య వివాహ నిషేధ చట్టం 2006 గురించి వివరిస్తూ ఆడపిల్ల వయస్సు 18 సంవత్సరాలు నిండక ముందే పెళ్ళి చేసుకున్నట్లయితే వాటి వల్ల కలిగే మానసిక శారీరక ఆర్థిక అనర్థాలు వివరించారు.

# జమ్మికుంట ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలి

**బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అనిల్ యాదవ్**

తెలంగాణ తేజ నవంబర్ - 06 కరీంనగర్ :



తెలంగాణ సాంఘిక సంక్షేమ జమ్మికుంట బాలుర గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ వ్యవహారం తీవ్ర దుమారం రేపుతోంది. గురుకులంలో నెలకొన్న విద్యార్థుల సమస్యలను పరిశీలించడానికి వెళ్లిన తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు దార మధును ప్రిన్సిపాల్ గేటు వద్ద అడ్డుకుని, దురుసుగా ప్రవర్తించడాన్ని బి సి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అనిల్ యాదవ్‌తీవ్రంగా ఖండించారు. ప్రిన్సిపాల్ విద్యార్థుల ఇబ్బందులను ఉన్నతాధికారుల దృష్టికి రాకుండా కప్పిపుచ్చే ప్రయత్నం చేస్తున్నారని అనిల్ యాదవ్ ఆరోపించారు. దీనికి ఉదాహరణగా, అక్టోబర్ 29 న గురుకులం లోని ఓ విద్యార్థికి కరెంట్ షాక్ తగిలిన కీలక విషయాన్ని సైతం ప్రిన్సిపాల్ ఉన్నతాధికారులకు తెలియకుండా దాచిపెట్టారని ఆయన వెల్లడించారు. విద్యార్థుల చదువు, ఆరోగ్యం, భద్రతలను పర్యవేక్షించడానికి వచ్చే నాయకులను అడ్డుకోవడం అంటే, ఇది కేవలం మర్యాద లేని చర్య మాత్రమే కాదని, విద్యార్థుల సంక్షేమాన్ని అవమానించినట్లే అని అధ్యక్షుడు అనిల్ యాదవ్ఆగ్రహం వ్యక్తం చేశారు. టి జి పి ఏ రాష్ట్ర నాయకులు దార మధు గత పదేళ్లుగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, జనరల్ గురుకులాల విద్యార్థుల కోసం నిస్వార్థంగా పని చేస్తున్నారని, అలాంటి మంచి నాయకుడిని అవమానించడం అంటే సామాజిక హితం కోరే వారిని అవమానించినట్లే' అని ఆయన స్పష్టం చేశారు. పరిస్థితి తీవ్రత దృష్ట్యా, సంబంధిత ఉన్నతాధికారులు, మంత్రి వెంటనే స్పందించి, ఆ ప్రిన్సిపాల్ పై తక్షణమే చర్య తీసుకొని సస్పెండ్ చేయాలని బి సి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అనిల్ యాదవ్‌డిమాండ్ చేశారు.

## పెద్ద గుండవెల్లి గ్రామంలో సిసి కెమెరాలు ప్రారంభించిన సిద్దిపేట పోలీస్ కమిషనర్ విజయ్ కుమార్

తెలంగాణ తేజ ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో



మద్యం సేవించి వాహనాలు నడిపి నిండు నూరేండ్ల జీవితాన్ని రోడ్డు ప్రమాదాల రూపంలో కోల్పోవద్దని వాహనదారులకు ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నానని సిద్దిపేట సిపి విజయ్ కుమార్ అన్నారుసిద్దిపేట జిల్లా దుబ్బాక మండలంపెద్ద గుండవెల్లి గ్రామంలో సిద్దిపేట పోలీస్ కమిషనర్ విజయ్ కుమార్ పర్యటించి రేణుక ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అంతకుముందు గ్రామంలో నిఘా నేత్రలను.రేణుక ఎల్లమ్మ ఆలయ చేర్మెన్ మహేష్ తో కలిసి ప్రారంభించారు పాఠశాలలో వాలీబాల్ ఆడుతున్న క్రీడాకారులకు క్రీడా దుస్తులను అందజేశారు ఈ సందర్భంగా సిపి విజయ్ కుమార్ మాట్లాడుతూ డ్రంక్ అండ్ డ్రైవ్ మద్యం సేవించి వాహనాలు నడుపుతే రోడ్డుపై నడిచే వారికి కూడా ప్రమాదాలు జరుగుతున్నాయి వారి నిండు ప్రాణాలను కోల్పోతున్నారని అన్నారు ఇలాంటివి రాజీవ్ రహదారి తో పాటు ఇతర రహదారులపై కూడా మధ్యకాలంలో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగి ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు మద్యం సేవించి వాహనాలు నడిపితే 10 వేల జరిమానా అనేది ఇప్పుడు వచ్చింది కాదు అని అన్నారు 2019 లోనే చట్టంలో ఉంది అని అన్నారు ఈ జీవోను న్యాయ స్థానంలో ఇప్పుడు అమలు చేస్తున్నారని అన్నారు ప్రజలు వాహనదారులు పోలీసులకు సహకరించాలని అన్నారు మద్యం సేవించి వాహనాలను నడపకూడదు అని నా తరఫున నా పోలీస్ శాఖ తరఫున విజ్ఞప్తి చేస్తున్నాని అన్నారు మద్యం సేవించి వాహనాలు నడుపుతే పదివేల జరిమానా చేసి చూస్తే పోలీసు వారికి ఏం రాదు అని అన్నారు అందుకే ప్రజలందరూ సహకరించాలని అన్నారు: ఈ కార్యక్రమంలో శ్రీ రేణుక మాత ఆలయ కమిటీ చైర్మన్ శ్రీ రేణుక మాత ఆలయ కమిటీ చైర్మన్ ఏల్పుల మహేష్, క్యాషియర్ కొండ్ర యాదగిరి, శాశ్వత కార్యదర్శి చందిరి దుర్గారెడ్డి, ఉపాధ్యక్షుడు మల్లు గారి ప్రభాకర్, సభ్యులు రాళ్ల బండి ప్రవీణ్ కుమార్, గ్రామస్తులు బండారి రామచంద్రం, గుండెల రవి, పంజ సత్యం, దండు రవి తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ హక్కుల సాధన సభ కోసం చలో ఢిల్లీ

**ఈ నెల 26 కార్యక్రమం కోసం పోస్టర్ ఆవిష్కరణ**



తెలంగాణ తేజ నవంబర్ - 06
పెద్దపల్లి జిల్లా ప్రతినిధి

మంథని నియోజక వర్గం కేంద్రంలో గురువారం రోజున జాతీయ మాల మాల మహానాడు నియోజక వర్గ ఇంచార్జీ కందుగుల రాజన్న, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అప్పాల పోచమల్లయ్య ఆధ్వర్యంలో చలో ఢిల్లీ వాల్ పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు నూకల బానయ్య, జాతీయ మాల మహానాడు పెద్దపల్లి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి ఆర్ల జ్ఞాని, జై భీమ్ సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షుడు జంజర్ల సుదర్శన్ రావు, మంథని మండల అధ్యక్షులు జంజర్ల రాజు, జంజర్ల శ్రీనివాస్, ఎడ్ల కిష్టయ్య, మలహార్ రావు మండల బాధ్యులు పసుల పోశయ్య, ముత్తారం మండల బాధ్యులు బొబ్బిలి రాజు, వల్లంకుంట గ్రామ కమిటీ అధ్యక్షులు వేల్పుల రవి తదితరులు పాల్గొన్నారు. భారత దేశంలో రాజ్యాంగాన్ని నీరు గార్చే ప్రయత్నాన్ని అడ్డుకోవడం కోసమే అన్ని కుల సంఘాలను కలుపుకొని రాజ్యాంగ పరిరక్షణ, బహుజనుల హక్కుల సాధన సభను ఢిల్లీలో జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో సభ నిర్వహించడం జరుగుతుందని మంథని, పెద్దపల్లి, భూపాలపల్లి జిల్లా లో ఉన్న ప్రతి ఒక్క మాల బిడ్డ, అంబేద్కర్ వాదులు, భారత రాజ్యాంగ రక్షణను కోరుకునే ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరడం జరిగింది.

# డాక్టర్ సురభి శ్రీధర్‌కు నంది అవార్డు ప్రధానం

**తెలంగాణ తేజ నవంబర్ - 06**
**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి**



వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చేస్తున్న సేవా కార్యక్రమాలకు ఆసియా ఇంటర్నేషనల్ కల్చరల్ రిసర్చ్ స్ఫూర్తి అకాడమీ, స్ఫూర్తి ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్, స్ఫూర్తి సర్వీస్ సొసైటి ఇండియా ఎన్జీవో ఆధ్వర్యంలో ఈ నెల 05 న హైదరాబాద్ ఆర్టీసి ఎక్స్ రోడ్ ముషీరాబాద్ లోని సిటి కల్చర్ ఆడిటోరియంలో వివిధ రంగాలలో సేవలందించిన సామాజిక సేవకులకు జాతీయ స్థాయి అవార్డులు ప్రధానం చేశారు. దీనిలో భాగంగా వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో డాక్టర్ సురభి శ్రీధర్ చేస్తున్న సేవలను గుర్తించి ప్రముఖుల చేతుల మీదుగా సంస్థ నిర్వాహకులు డాక్టర్ ఆకుల రమేష్ నంది అవార్డు ను సురభి శ్రీధర్ కు అందించారు. అనంతరం సురభి శ్రీధర్ మాట్లాడారు.. తమ సంస్థ ఆధ్వర్యంలో ఎంతో మంది నిస్వార్థ యులకు దాతల సహకా రంతో సేవా కార్యక్రమాలను చేపట్టడం జరిగినదని తెలిపారు. తను తీసుకుంటున్న ప్రతి అవార్డు తను చేస్తున్న సేవా కార్యక్రమాలకు సహాయం అందిస్తున్న ప్రతి ఒక్కరికి అంకితం చేస్తున్నానని తెలిపారు. సురభి శ్రీధర్ కు నంది అవార్డు రావడం పట్ల పలురు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలుపుకుంటున్నానని సురభి శ్రీధర్ తెలిపారు.

# ప్రజల పక్షపాతి డాక్టర్ మధుశేఖర్‌చే రూ.100లకే వైద్యం

**తేజ న్యూస్ నవంబర్ 5 (నిజామాబాద్ )**




జిల్లా నిజామాబాద్, ఆర్మూర్ సిటీలో కీర్తిగాంచిన ఎం.జె హాస్పిటల్ లో ఇక నుంచి వైద్యం కోసం మూడు వందలు గాకుండా కేవలం "వంద రూపాయలకే" ట్రీట్మెంట్ ఉంటుందని ఆసుపత్రి సుప్రీమో రాష్ట్ర ప్రఖ్యాత డాక్టర్ బద్దం మధుశేఖర్ ప్రకటన చేశారు. బహుశా మన తెలంగాణ రాష్ట్రంలో ఇది తొలిసారై ఉంటుంది. ప్రజా సంక్షేమంలో భాగంగా ప్రకటనై ఉండొచ్చు. ఇంతేగాకుండా బీంగల్ వాసులకు ఉచితంగా వైద్యం చేస్తానంటూ మరో బంపర్ ప్రకటన చేశారు. విటన్నింటిని తన 62వ జన్మదినం సందర్భంగా నవంబర్ 3న బర్త్ డే గిఫ్ట్ గా ప్రకటించారు. ఐతే విచిత్రమేమిటంటే వంద 100రూపాయలు కూడా కాకుండా ప్రజలకు "మొత్తం ఉచితంగా" సేవలు అందించాలని తనకు ఉందని అన్నారు. అయితే కొందరు బాధితులు సానుభూతిపరులు ఆలా చేస్తే బాగుండదని నచ్చ చెప్పారని, వారి సూచనల్ని గౌరవిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నానని డాక్టర్ గారు తెలియజేశారు. ఏదేమైనా నేడు అత్యాధిక ధరలతో తల్లడిల్లుతున్న ప్రజానీకం కోసం డాక్టర్ గారు ఇలాంటి శుభనిర్ణయం తీసుకోవడం చాలా అభినందనీయం. విశాల హృదయంగల వ్యక్తిగా ప్రజా పక్షపాతిగా మానవీయ విలువల రక్షకులుగా సామాన్య ప్రజల్లో నిలుస్తారని ఆశిదాం.

## పత్తి ఎకరానికి 7 క్వింటాళ్ల
# పరిమితిని తొలగించాలి

**తేమశాతం 8 నుండి 16 వరకు ఉన్న కొనుగోలు చేయాలి**

**సిపిఐ మండల కార్యదర్శి బోనగిరి రూపేష్**



**తెలంగాణ తేజ, బెజ్జంకి నవంబర్ 6**

సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల కేంద్రంలోని సిపిఐ ఆధ్వర్యంలో సిపిఐ పార్టీ జిల్లా సమితి పిలుపులో భాగంగా సిసిఐ పత్తి కొనుగోలు సెంటర్లను సందర్శించి,పత్తి రైతులతో నిరసన కార్యక్రమం తెలపడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి బోనగిరి రూపేష్ మాట్లాడుతూ అకాల వర్షాలకు నష్టపోయిన పత్తి రైతులను ప్రభుత్వము ఆదుకోవాలని, అదేవిధంగా సిసిఐ కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా తెచ్చిన నిబంధనలు భేషరతుగా తొలగించాలని, కిసాన్ కంపాస్ యాప్ ద్వారా రైతులు అయోమయాన్ని గురవుతున్నారని, తేమ పేరుతో రైతులను దోపిడి చేయవద్దని వెంటనే ఎనిమిది నుంచి 16 వరకు తేమ ఉన్న పత్తిని సిసిఐ వారు కొనుగోలు చేయాలని రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం 320 కాటన్ మిల్లులను సీసీ ద్వారా కొనుగోలు చేయడానికి నోట్ 5 చేసిందని అందులో 117 మిల్లులు మాత్రమే కొనుగోలు పక్రియ జరుగుతుందని, సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా 22( సీసీఐ) కొనుగోలు సెంట్రల్ ను ఏర్పాటు చేయగా 17 మాత్రమే కొనుగోలు సెంటర్లో పత్తి కొనుగోలు ప్రారంభించారు.యుద్ధ ప్రాతిపదికన ఎలాంటి షరతులు లేకుండా పత్తిని కొనుగోలు చేసి రైతులకు రైతుల పత్తిని కొనుగోలు చేయాలని,ఎకరానికి 12 క్వింటాల్ల పత్తిని కొనుగోలు చేయాలని,అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎకరానికి 20000 చొప్పున చెల్లించి ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో (ఏఐఎస్ఎఫ్ )జిల్లా అధ్యక్షులు సంఘం మధు,ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులు దొంతరవేణి మహేష్, సిపిఐ గ్రామ కార్యదర్శి కల్లూరి బాలమల్లు, బండి సమ్మయ్య, సంఘ తిరుపతి, రామంచ శేఖర్, కుంట లక్ష్మణ్,తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



# గురుకులాల 11వ జోనల్ స్పోర్ట్స్ మీట్ కు హాజరైన సీఐ సంజీవ్

**క్రీడాకారులు మంచి నైపుణ్యంతో ఆటలు ఆడాలి - మానకొండూరు సీఐ బి సంజీవ్**









**తేజ న్యూస్ నవంబర్ 6 (మానకొండూరు/ కరీంనగర్)**

తెలంగాణ రాష్ట్రంలోని ఎస్సీ గురుకులాల 11వ జోనల్ స్పోర్ట్స్ మీట్ దేవంపల్లిలో జరుగుతున్నందున మానకొండూరు సిఐ బోలుమాల సంజీవ్ గురువారం హాజరయ్యారు. ఆయన ఈ సందర్భంగా పి డి, పి ఈ టి,లాకు టోపీలను, టీ షర్ట్ లను స్పాన్సర్ చేశారు. ఈ సందర్భంగా ఆయన క్రీడాకారులను పరిచయం చేసుకొని విద్యార్థులు స్పోర్ట్స్ స్పిరిట్ తో ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. క్రీడలు మానసిక, శారీరిక శక్తిని, ఉల్లాసాన్ని ఇస్తాయన్నారు. అనంతరం గురుకులాల పూర్వ విద్యార్థి, సీనియర్ జర్నలిస్టు మొగురం రమేష్ కు కూడా టీ షర్టును,టోపీని, బహుమతి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గోలి జగన్నాథం, కోకో సదానందం, పి ఈ టి లు ప్రవీణ్, శివ ప్రసాద్, శేఖర్, సూపరిండెంట్ శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

# మెడికల్ బోర్డు ప్రకియ ప్రారంభించాలి

**డిస్మిస్ ఉద్యోగులకు అవకాశం కల్పించాలి -16 మస్టర్ల నిబంధన ఎత్తివేయాలి**

**బ్రాంచ్ కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ -వైస్ ప్రెసిడెంట్ భీమనాథుని సుదర్శన్**

**మందమర్రి నవంబర్ 06 (తెలంగాణ తేజ న్యూస్)**

మెడికల్ బోర్డు ప్రక్రియ నిర్వహించకుండా కాలయాపన చేయడం యాజమాన్యానికి సరికాదని, పాత పద్ధతిలో మెడికల్ బోర్డు ఇన్వాల్యుయేషన్ ప్రారంభిస్తూ ఫిట్ అయిన అభ్యర్థులకు ఉద్యోగ నియామక పత్రాలు అందజేయాలని ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ సత్యనారాయణ, వైస్ ప్రెసిడెంట్ భీమనాథుని సుదర్శన్ లు డిమాండ్ చేశారు. మందమర్రి ఏరియా కళ్యాణిఖని 5వ గని, కళ్యాణిఖని ఉపరితల గని, వర్క్ షాప్, సివిల్ డిపార్ట్మెంట్, ఏరియా స్టోర్ డిపార్ట్మెంట్లలో గురువారం నిర్వహించిన ద్వార సమావేశంలో వారు పాల్గొని ధర్నా నిర్వహించారు. అనంతరం కార్మికుల సమస్యల పరిష్కరించాలని ఏరియా వర్క్ షాప్ లో సింగరేణి యాజమాన్యానికి మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిలిపివేసిన మెడికల్ బోర్డు పాత పద్ధతిలో నిర్వహించాలని, కార్మికులకు సొంత ఇంటి పథకం అమలు చేస్తూ, కోల్ ఇండియా చెల్లిస్తున్న విధంగా పెర్క్స్ పై ఆదాయ పన్ను యాజమాన్యం భరించాలని డిమాండ్ చేశారు. మారుపేర్ల ఉద్యోగుల సమస్యలను పరిష్కరించి, డిపెండెంట్ ఎంప్లాయిమెంట్ నిరాకరించిన ఉద్యోగుల వారసులను అనుమతించాలన్నారు. డిస్మిస్ ఉద్యోగులకు అవకాశం కల్పిస్తూ ఉద్యోగంలోకి తీసుకోవాలని, 150 మస్టర్లు సర్క్యులర్ తీసివేయాలని, నెలకు 16 మస్టర్లు చేయని ఉద్యోగులను




కౌన్సిలింగ్ కు హాజరుకావాలనే విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల దీర్ఘకాలిక పెండింగ్ సమస్యలు తక్షణమే పరిష్కరించాలని కోరారు. లేని పక్షంలో జనవరి మాసంలో సింగరేణి సమ్మెకు సిద్ధమని హెచ్చరించారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఏఐటియుసి యూనియన్ నిరంతర పోరాటాలు కొనసాగిస్తుందని ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ అసిస్టెంట్ సెక్రటరీ సోమిశెట్టి రాజేశం, బ్రాంచ్ జాయింట్ సెక్రెటరీ కంది శ్రీనివాస్, ఏరియా నాయకులు బానయ్య, టేకుమట్ల తిరుపతి, ఆంటోని దినేష్, ఎగేటి రాజేశ్వరరావు, ముల్కల వెంకటేశ్వర్లు, కుమారస్వామి, సాదినేని ప్రభాకర్, ఫిట్ కార్యదర్శులు గాండ్ల సంపత్, ప్రభాకర్ శర్మ, మర్రి కుమార్, కలువల శ్రీనివాస్, సంజీవ్ కుమార్కె.ఓదెలు, కమిటీ సభ్యులు మేకల సంతు, పారిపల్లి రాజేశం, తోట వెంకటస్వామి, కన్నం వేణు, పంగ చంద్రశేఖర్, హేమ చందు, భూక్యా రాజేందర్, భగవాన్ రెడ్డి, భూక్యా తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# భారీ వాహన డ్రైవర్లకు ప్రత్యేక అవగాహన సదస్సు

**వేములవాడ ఏఎస్పీ ఆధ్వర్యంలో వ్యాన్ ఓనర్స్ అసోసియేషన్ కార్యక్రమం**




**తెలంగాణ తేజ వేములవాడ టౌన్ 6 నవంబర్ 2025**

?రాష్ట్రంలో ఇటీవల పెరుగుతున్న రోడ్డు ప్రమాదాల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని, రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో కీలక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని వ్యాన్ ఓనర్స్ అసోసియేషన్ సహకారంతో డ్రైవర్లకు ప్రత్యేక అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సదస్సులో ముఖ్యంగా భారీ వాహనాల హెవీ వెహికల్స్ డ్రైవర్లకు పాటించాల్సిన నిబంధనలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు.

**ప్రమాదాల నివారణపై ఏఎస్పీ కీలక సూచనలు.**

ఈ సందర్భంగా ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి మాట్లాడుతూ..డ్రైవర్లు నిర్లక్ష్యం వహించడం వల్లే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా భారీ వాహనాలు నడిపే డ్రైవర్లు ఎక్కువ గంటలు విశ్రాంతి లేకుండా డ్రైవింగ్ చేయడం మానుకోవాలని, దీనివల్ల కలిగే నిద్రమత్తు ప్రమాదాలకు ప్రధాన కారణమని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగం, డ్రైవింగ్ చేసేటప్పుడు సెల్‌ఫోన్ మాట్లాడటం వంటి అంశాలపై కఠినంగా ఉండాలని సూచించారు. డ్రైవింగ్ అనేది వృత్తి మాత్రమే కాదని, అది అనేకమంది కుటుంబాల భవిష్యత్తుతో ముడిపడి ఉందని గుర్తు చేశారు. అనంతరం డ్రైవర్లతో రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు..ఇక్కడ పట్టణ సీఐ వీరప్రసాద్, ట్రాఫిక్ ఎస్ఐ సముద్రాల రాజు, ఎస్సై రామ్మోహన్,పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

## చీమలకు భయపడి మహిళ ఆత్మహత్య

**తెలంగాణ తేజ ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో**



సంగారెడ్డి జిల్లా అమీన్ పూర్ పీఎస్ పరిధిలోని నవ్య హోమ్స్ కాలనీలో చీమలకు భయపడి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న చిందం మనీషా(25) మనీషాకు చిన్నప్పటి నుండి చీమలు అంటే భయం మైర్మోకోఫోబియా వ్యాధి ఉన్నట్లు తెలిపిన సీఐ నరేష్ శ్రీకాంత్ ను 2022లో మనీషా వివాహం చేసుకోగా, అన్వికా(3) కూతురు కూడా ఉంది.. భర్త డ్యూటీకి వెళ్ళిన సమయంలో ఇంట్లో ఫ్యానుకు చీరతో ఉరివేసుకొని మనీషా బలవన్మరణం ఐయాం సారీ అన్ని జాగ్రత్త.. అన్నవరం, తిరుపతి హుండీలో రూ.1116 వేయాలని అలాగే ఎల్లమ్మకు ఒడిబియ్యం పోయడం మరిచిపోకండి అంటూ రాసిన లేఖ ఘటనాస్థలంలో లభ్యం.. ఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు

# సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**అపరిచిత వ్యక్తులకు సమాచారం ఇవ్వకూడదు - సైబర్ జాగరూకత దివాస్ ద్వారా విద్యార్థులకు అవగాహన**

**- బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ -సిఐ శశిధర్ రెడ్డి**



**మందమర్రి నవంబర్ 06 (తెలంగాణ తేజ న్యూస్)**

ప్రతి ఒక్కరి చేతిలో మొబైల్ వాడకం ఇంటర్నెట్ సేవలు సులభం కావడంతో సైబర్ మోసాలకు పాల్పడే వారి సంఖ్య ఎక్కువ అయిందని, సైబర్ మోసాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని వ్యక్తిగత సమాచారం, ఆర్థిక సమాచారం తెలియని వ్యక్తులతో పంచుకోకూడదని బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ మందమర్రి సిఐ శశిధర్ రెడ్డిలు తెలిపారు. మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం ఎస్సై రాజశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించిన సైబర్ జాగరూకత దివాస్ కార్యక్రమానికి ఏసీపీ రవికుమార్, సిఐ శశిధర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ, అంతర్జాల ప్రపంచంలో విద్యార్థులు సురక్షితంగా ఉండేందుకు సైబర్ మోసగాళ్ల ట్రాప్ లో పడకుండా అప్రమత్తంగా ఉండేందుకు సైబర్ జాగరూకత దివాస్ కార్యక్రమాన్ని పోలీసులు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నారని అన్నారు. ఇంటర్నెట్ వినియోగంలో విద్యార్థులందరూ జాగ్రత్తలు పాటించాలని, అమాయకులను లక్ష్యంగా చేసుకొని సైబర్ మోసగాళ్లు వర్క్ ఫ్రం హోం ద్వారా డబ్బులు సంపాదించవచ్చని పార్ట్ టైం జాబులు ఇప్పిస్తామనే సందేశాలకు స్పందించకూడదని తెలిపారు. ప్రభుత్వ అధికారులు పోలీసులమని ఫోన్ కాల్స్ కు భయపడకూడదని, తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు వస్తుందని పెట్టుబడులు పెట్టాలని వచ్చే మెసేజ్లకు కాలాస్ నమ్మకూడదని తెలిపారు. మీ ఫోన్ లోకి వచ్చే ఓటీపీలను ఎవరితో కూడా షేర్ చేయకూడదని చెప్పారు. అపరిచితుల నుండి వచ్చే ఆన్లైన్ లింకులు కాల్స్ సందేశాల పట్ల అప్రమత్తంగా ఉండాలని వ్యక్తిగత ఆర్థిక సమాచారం ఎవరితోనూ పంచుకోకూడదని చెప్పారు. మోసానికి గురైనట్లు భావిస్తే సైబర్ క్రైమ్ హెల్ప్ నెంబర్ 1930కి లేదా స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పోలీస్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# వేగంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు

**జిల్లాలో 70 శాతం మార్క్ ఔట్ పూర్తి -ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**తంగళ్ళపల్లి మండల పరిధిలో మొత్తం 11 ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశం**

**(రాజన్న సిరిసిల్ల తెలంగాణ తేజ) నవంబర్ 06**

,జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగంగా ముందుకు సాగుతున్నాయని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. తంగళ్ళపల్లి మండల ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో హౌసింగ్ శాఖ నిర్మించిన మోడల్ హౌస్, మండేపల్లి, చింతలపల్లి, రాళ్లపేటలో మొత్తం 11 ఇందిరమ్మ ఇండ్లు పూర్తి కాగా గృహ ప్రవేశాలు గురువారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, కే కే మహేందర్ రెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.సొంత ఇంటి కల నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తున్నదని, దీనిలో భాగంగా లబ్ధిదారులకు నాలుగు విడతల్లో రూ. 5 లక్షల ఆర్థిక సహాయం మంజూరు చేస్తున్నదని తెలిపారు. ఆయా గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లు పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియ జేశారు. మిగతా లబ్దిదారులు అందరూ ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకొని, త్వరితగతిన తమ సొంత ఇంటి కలను పూర్తి చేసుకోవాలని పిలుపు ఇచ్చారు.ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు అధికారులు అందుబాటులో ఉండి నిర్మాణాలు పూర్తి చేసుకునేలా సహకరించాలని ఆదేశించారు.



**అందుబాటులోకి తీసుకురావాలి**

తంగళ్ళపల్లి ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో నిర్మిస్తున్న తహసీల్ కార్యాలయ భవనాన్ని ఇంచార్జి కలెక్టర్ పరిశీలించారు. త్వరితగతిన పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. అలాగే రాళ్ళపేట గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సందర్శించారు ఎంతమంది విద్యార్థులు ఉన్నారు? విద్యార్థులకు అందిస్తున్న బోధన, మౌలిక సదుపాయాల తీరుపై ఆమె ఆరా తీశారు. ఈకార్యక్రమంలో సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూపారెడ్డి, వైస్ చైర్మన్ నర్సింగ్, హౌసింగ్ పీడీ శంకర్, మండల ప్రత్యేక అధికారి, డీపీఓ శర్ఫుద్దీన్, తహసిల్దార్ జయంత్, ఎంపీడీఓ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.